

శ్వాసపైన ధ్యాస ధ్యానంగా మరాలి,
అది శూన్యంపై ధ్యానంగా మారుతుంది
- గౌతమ బుద్ధుడు


# జనస్వరం
అక్షరమే ఆయుధం

www.janaswaram.com



**పాఠకులకు విజ్ఞప్తి**

జనస్వరం న్యూస్ తెలుగు వారపత్రిక ద్వారా తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్ని కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి.
మా మెయిల్ ఐడీ : janaswaramnews@gmail.com
మొబైల్ నెంబర్ : 9642067900



సంపుటి : 1 | సంచిక : 65 | ఎడిటర్ : నరేష్ సాకే | వార సంచిక : (24-10-2021) | పేజీలు : 6

/ janaswaramNEWS / 9642067900


# దామోదరం సంజీవయ్య ఇంటిని స్మారకంగా మలుస్తాం



**- రూ.కోటితో నిధి ఏర్పాటు**
**- జనసేనాని పవన్ కళ్యాణ్**

హైదరాబాద్, (జనస్వరం) : సమతావాదులు.. ప్రజా సేవకులు నిత్యం స్మరించుకోవలసిన విలక్షణ నాయకుడు దామోదరం సంజీవయ్య అని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించిన తొలి అణగారిన వర్గాల నేత. కడు పేద కుటుంబంలో జన్మించి. అసాధారణ వ్యక్తిగా ఎదిగిన కారుణ్యమూర్తి సంజీవయ్య. సమకాలీన కుటిల నీతి కారణంగా రెండేళ్లకే ముఖ్యమంత్రి పదవిని వదులుకోవలసి వచ్చినా ఆ రెండేళ్ల కాలంలో ఆయన సాధించిన విజయాలు, ప్రజలకు అందించిన అపూర్వ సేవలు చిరస్మరణీయాలు. తెలంగాణ, ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాలలో వెనుకబాటుతనం రూపుమాపడానికి బీజాలు వేశారు. శ్రీకాకుళంలో వంశధార ప్రాజెక్టు, రాయలసీమలో గాజులదిన్నె, వరదరాజులు ప్రాజెక్టులు ఆ అపర భగీరథుని సంకల్పంతోనే రూపుదిద్దుకున్నాయి. కృష్ణా నదిపై పులిచింతల ప్రాజెక్ట్‌కు అంకురార్పణ చేసినదీ సంజీవయ్య. హైదరాబాద్ దాని చుట్టుపక్కల ప్రాంతాలలో నిజాం నుంచి ప్రభుత్వపరమైన భూములలో 6 లక్షల ఎకరాలను దళితులు, వెనుకబడిన వర్గాలు, కార్మిక కర్షకులు, కుల వృత్తిదారులకు పంపిణీ చేసిన భూభాంధవుడు.. భవిష్య దార్శనికతలో ఆయనకు ఆయనే సాటి. కార్మికులకు బోనస్, చట్టాల సవరింపునకు లా కమిషన్, అవినీతి నిరోధక శాఖ, చర్మకారుల కోసం లిడ్ క్యాప్, ఊరూరా పారిశ్రామిక వాడలు, ప్రభుత్వ రంగంలో పరిశ్రమలు, భాగ్యనగరం భవిష్యత్తు కోసం హైదరాబాద్ - సికింద్రాబాద్‌ను కలిపి మున్సిపల్ కార్పొ రేషన్ గాను ఆయనే ఏర్పా టు చేశారు. ఆనారోగ్యంతో ఉన్న తన తల్లిని చూడడానికి స్వగ్రామం వెళ్లి ఆమెకు వంద రూపాయలు ఇవ్వగా.."నాకు బాగోకపోతే నువ్వు డబ్బులు ఇచ్చావు. మరి డబ్బులు లేని తల్లులకు ఎవరిస్తారు" అన్న తల్లి మాటలకు చలించిపోయి వృద్ధులు, వికలాంగులకు పెన్షన్ పథకాన్ని సంజీ వయ్య ప్రారంభించి తల్లి మాటలకు ఒక ఫలితాన్ని అందించారు. కవి, రచయిత అయిన సంజీవయ్య తెలుగు, హిందీ, ఆంగ్ల భాషలలో అనర్గళంగా ఉపన్యసించేవారు. ముఖ్యంగా మాతృ భాషైన తెలుగుపై ఆయనకు మక్కువ ఎక్కువ. అందువల్లే ప్రభుత్వ కార్యాలయాలలో ఉత్తర ప్రత్యుత్తరాలు తెలుగులోనే జరపాలని నిర్దేశించి అమలు చేశారు. అర్ధ శతాబ్దం కిందటే ఆయన కులాల మధ్య సయోధ్యను సాధించారు. సామాజికంగా వెనుకబడిన బోయలు, కాపు - తెలగ - బలిజ - ఒంటరి ఇతర అనుబంధ కాపు కులాలను వెనుకబడిన జాబితాలో చేర్చి వారి

మిగతా 2లో...

### బద్వేలు ఉప ఎన్నికకకు త్రిసభ్య కమిటీ ఏర్పాటు

బద్వేలు అసెంబ్లీ ఉపఎన్నికలో జనసేన పార్టీ తరఫున బీజేపీకి సహాయ సహకారాలు అందించేందుకు ముగ్గురు సభ్యులతో ఒక కమిటీని పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నియమించారు. ఈ కమిటీలో తాతంశెట్టి నాగేంద్ర (పార్టీ రాష్ట్ర కమిటీ కార్యదర్శి), ముకరం చాంద్ (పార్టీ రాష్ట్ర కమిటీ కార్యదర్శి), సుంకర శ్రీని వాస్ (కడప అసెంబ్లీ పార్టీ ఇంఛార్జ్) ఈ కమిటీలో సభ్యులుగా నియమితులయ్యారు.


చిరస్మనీయుడు "సంజీవయ్య" 2లో
టీడీపీ కార్యాలయాలపై దాడి శ్రేయస్కారం కాదు 3లో
మహా పాదయాత్రకు పవన్ కళ్యాణ్ మద్దతు కావాలి 4లో
పెన్షన్లు, రేషన్ కార్డు తక్షణమే మంజూరు చేయాలి 5లో


## ప్రజాసమస్యలను తీర్చడమే పార్టీ ప్రధాన లక్ష్యం

**- జనసేనపార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలవలస యశస్వి**



విజయనగరం, (జనస్వరం) : జనసేన పార్టీ విజయనగరం ఇంఛార్జ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలవలస యశస్వి తలపెట్టిన గ్రామ గ్రామాన జనసేన పార్టీ కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఉదయం విజయనగరం నియోజకవర్గ పరిధిలో సారిక గ్రామంలో అమె ప్రజాధర్బార్‌ను నిర్వహించారు. ముందుగా ఉదయాన్నే సారిక గ్రామంలో, జనసేన పార్టీ సిద్ధాంతాలు, గ్రామ గ్రామాన జనసేన కార్యక్రమ

మిగతా 2లో...

## పార్టీ బలోపేతమే లక్ష్యం

**జనసేన నాయకులు యుగంధర్ పొన్నాల**

పాలసముద్రం, (జనస్వరం) : పాలసముద్రం మండల కేంద్రంలో జనసేనపార్టీ మండల స్థాయి సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనసేనపార్టీ నియోజకవర్గ ఇంఛార్జ్ డాక్టర్ యుగంధర్ పొన్నాల పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ స్థాయి నుండి మండల స్థాయి వరకు పార్టీని బలోపేతం చేయాల్సిన ఆవశ్యకత ఉందని, ఈ రాష్ట్రంలో జనరంజకమైన పాలనను జరగాలంటే పవన్ కళ్యాణ్‌ని ముఖ్యమంత్రి చేయాలని లేదంటే ఇంకా అరాచకం ఇంకా దౌర్జన్యం ఇంకా దిగ జారిపోయే ప్రమాదం ఉందని ఎద్దేవా చేశారు. 2023 జమిలి ఎలక్షన్ అయినా, 2024 జనరల్ ఎలక్షన్‌లో కాబోయే ముఖ్యమంత్రి పవన్ కళ్యాణే అని తెలిపారు.

మిగతా 2లో...

## టీడీపీ, వైసీపీ దొందూ దొందే

**- ప్రజల దృష్టి మరల్చేందుకే దీక్షల పర్వం**
**- అనంతపురం జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు జయరామిరెడ్డి**



అనంతపురం, (జనస్వరం) : అధికార వైసీపీ, ప్రతిపక్ష టీడీపీ రెండు దొందూ దొందే అని, ప్రజల దృష్టి మరల్చేందుకే వారు దీక్షల పర్వానికి తెర తీశారని జనసేన జిల్లా ఉపాధ్యక్షులు లాయర్ జయరాం రెడ్డి విమర్శించారు. టీడీపీ, వైసీపీలు మీ దొంగ నాటకాలు ఇంకా చాలి ంచి రాష్ట్ర ప్రజల కోసం పని చేయాలన్నారు. రాష్ట్రం విడిపోయి నాటి నుంచి నేటి వరకు 2014 నుంచి 19 వరకు టీడీపీ, 2019 నుంచి నేటి వరకు వైసీపీ దాదాపు 5 లక్షల కోట్ల అప్పులు చేసినా రాష్ట్రంలో ఎటువంటి అభివృద్ధి జరగలేదన్నారు. వైసీపీ తమ అసమర్థత పాలన కప్పిపుచ్చుకోవడానికి ప్రతిపక్ష పార్టీల పైన దాడులు చేస్తోందని." టీడీపీ తన ఉనికి కోసం చంద్రబాబు నాయుడు తన అనుచరులు

మిగతా 2లో...

(మొదటిపేజీ తరువాయి)

### దామోదరం సంజీవయ్య ఇంటిని

## స్మారకంగా మలుస్తాం

అభ్యున్నతికి పాటు పడ్డారు. ఇవన్నీ కేవలం రెండేళ్ల ఆయన పాలనా కాలంలో ఆచరించి చూపారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షునిగా పనిచేసిన అణగారిన వర్గాలకు చెందిన తొలి నాయకుడిగా కీర్తిగాంచారు. అంతటి మహోనుభావుడు జీవిత చరమాంకంలో అతి సాధారణంగా బతికారు. ఆయన పరమపదించేనాటికి ఆయనకున్న ఆస్తులు 17 వేల రూపాయల నగదు. ఒక పాత ఫియట్ కారు. అదే మరి ఇప్పటి నాయకులైతే..? అందుకే సంజీవయ్యని 'నిత్య స్మరణీయుడు'గా భావిస్తున్నాను. ఆయన చేసిన సేవలకు గుర్తుగా ఆయన ఇంటిని స్మారక చిహ్నంగా మలచడానికి జనసేన పక్షాన సంకల్పించామన్నారు. ఇందుకోసం ఒక కోటి రూపాయలతో ఒక నిధిని ఏర్పాటు చేయడానికి నిర్ణయించామని తెలియజేశారు.

## ప్రజాసమస్యలను తీర్చడమే పార్టీ ప్రధాన లక్ష్యం

వివరాలతో కూడిన కరపత్రాలను జనసైనికులు బొబ్బాది చంద్రు నాయుడు (చందు) మరియు రాజేష్ ఇంటి ఇంటికి వెళ్లి ప్రజలకు వివరిస్తూ పంచిపెట్టారు. అనంతరం జనసేన నాయకురాలు పాలవలస యశస్వి సారిక గ్రామంలో రచ్చబండ వద్ద ప్రజాధర్బార్ ను నిర్వహించారు. కార్యక్రమంలో ప్రజలనుంచి వచ్చిన వినతులు తీసుకుని ప్రజాసమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా సమస్యలను తీర్చడమే జనసేన పార్టీ ప్రధాన లక్ష్యమని, ఇందులో భాగంగానే ప్రతీ ఆదివారం నియోజకవర్గ పరిధిలో అన్ని గ్రామాల్లోను గ్రామ గ్రామాన జనసేన పేరుతో ప్రజాధర్బార్‌ను, కార్పొరేషన్ పరిధిలో కూడా నిర్వహించి ప్రజల సమస్యలను తెలుసుకొని, ఆసమస్యలను పరిష్కరించేందుకు జనసేన పార్టీ నిర్విరామంగా కృషి చేస్తుందని తెలిపారు. ముఖ్యంగా అన్ని వర్గాల ప్రజలనుంచి పెన్షన్లు, రేషన్ కార్డు అర్ధాంతరంగా ఆపివేశారని వినతులు వస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సారిక గ్రామ జనసైనికులు కృష్ణ, సాయి, సందీప్, సాయి, నాయుడు, జగదీష్, ఎ.సాయి, జనసేన పార్టీ నాయకులు, జిల్లా చిరంజీవి యువత అధ్యక్షుడు త్యాడ రామకృష్ణారావు (బాలు), రవితేజ, కిలారి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### టీడీపీ, వైసీపీ

## దొందూ దొందే

చేత ఇప్పించి పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారన్నారు. ఇన్ని రోజులు ఈ రెండు పార్టీలను ఎన్నుకొని తప్పు చేశామని ప్రజలు భావిస్తున్నారని, జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌తోనే మార్పు సాధ్యమవుతుందన్నారు.

## పార్టీ బలోపేతమే లక్ష్యం



కాబట్టి జగన్ పోవాలి, పవన్ రావాలి అంటే యువశక్తి రాజకీయ శక్తిగా మారాలని తెలియజేశారు. ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు లతీష్, నియోజకవర్గం సమన్వయ కర్త రూపేష్ రాజు, జనసేన నాయకులు రమేష్ మదన్, రఘు, యువరాజ్, తలారి రుద్ర, కేశవ్, లోకేష్, కుమార్, రేణు ప్రసాద్, సుధాకర్, ఢిల్లీ బాబు, జానకిరామ్, తులసి తదితురులు పాల్గొన్నారు.

# చిరస్మరణీయుడు "సంజీవయ్య"

**"ఎన్ని ఉన్నత పదవులను అలంకరించినా సాదాసీదాగా కలివిడిగా కలిసిపోయే వ్యక్తిత్వం సంజీవయ్యది. ఆయన పదవులకోసం ఎన్నడూ ఆరాట పడలేదు, పాకులాడలేదు. నేడు దళిత వర్గాల ప్రజా ప్రతినిధులు, నాయకులు సంజీవయ్యను విస్మరించడం విచారకరం."**




దేశ చరిత్రలో తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య. ఆంధ్రప్రదేశ్ అవతరించినప్పటి నుంచి ఏకైక దళిత ముఖ్యమంత్రి సంజీవయ్య మాత్రమే. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే దళితుడే తొలి ముఖ్యమంత్రి అని ప్రకటించిన టీఆర్ఎస్ మాట తప్పింది. కాంగ్రెస్ పార్టీ తప్ప మరే పార్టీ ఆంధ్రప్రదేశ్‌లో దళితులకు అలాంటి అవకాశాలు కల్పించలేదు. ముఖ్యమంత్రిగా సంజీవయ్య సేవలు దేశానికే ఆదర్శంగా నిలిచాయి. దాంతో సంజీవయ్య ఆయన సామాజిక వర్గానికే పరిమితం కాకుండా పీడిత ప్రజలకు ప్రియతమ నాయకుడిగా ఎదిగారు. జాతీయ స్థాయిలో బహుజన అనే విస్తృత భావవ్యాప్తి కోసం, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలను ఐక్యపరిచే లక్ష్యంతో 'సేవాస్థంబ్' అనే సంస్థను సంజీవయ్య ఏర్పాటు చేశారు. ప్రస్తుత బహుజన సమాజ్ పార్టీ (బీఎస్‌పీ) జాతీయ వ్యవస్థాపకుడు కాన్షీరాం వంటి దళిత బహుజన రాజకీయవేత్తలకు ఆయన మార్గదర్శిగా నిలిచారు. ప్రజా ప్రాతినిధ్యాన్ని పవిత్ర బాధ్యతగా, సమాజ సేవను మహదావకాశంగా భావించి మానవీయ చరిత్రను మిగుల్చుకున్న మహా వ్యక్తి సంజీవయ్య. 1950ల నాటి సామాజిక పరిస్థితులలో అట్టడుగు దళిత కులానికి చెందిన దామోదరం సంజీవయ్య తన ఉన్నత ఆశయాలు, ఆచరణ, ఆసరాగా, రాజకీయంగా ఎదిగారు. ఆయన ఏనాడూ ఆడంబరాలకు, అహంకారానికి తావివ్వలేదు. ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లా కల్లూరు మండలం, పెద్దపాడు గ్రామంలో సుంకులమ్మ, మునిదాసు దంపతులకు 1921 ఫిబ్రవరి 14న జన్మించారు. సంజీవయ్య ఎస్.ఎస్.సి.లో జిల్లాలోనే ప్రథమ స్థానంలో ఉత్తీర్ణులయ్యారు. అనంతపురం ఆర్ట్స్ కాలేజీలో చేరి 1942లో పట్టభద్రులయ్యారు. ఆ తరువాత పౌర సరఫరా శాఖ ఇన్‌స్పెక్టర్‌గా ఎంపికై విధి నిర్వహణలో మేటిగా పేరుపొందారు. మద్రాసు వెళ్లి న్యాయ శాస్త్రంలో పట్టభద్రులై, 1950లో అక్కడే న్యాయవాది వృత్తి చేపట్టారు. సంజీవయ్య చురుకుదనం, చొరవను గుర్తించిన కాంగ్రెస్ పార్టీ ఆయనకు పార్టీ సభ్యత్వం ఇచ్చి, రాజకీయాల్లోకి తీసుకొచ్చింది. 1950 జనవరి 26న రాజ్యాంగం అమలులోకి వచ్చిన తరువాత ఏర్పడిన ప్రొవిజినల్ పార్లమెంటు సభ్యునిగా ఆయన నియమితులయ్యారు. ఇదే సందర్భంలో హోం విభాగ సభ్యునిగా ఆయన సమర్థంగా వ్యవహరించారు. 1952లో జరిగిన సాధారణ ఎన్నికల్లో కర్నూలు అసెంబ్లీ స్థానం నుంచి గెలుపొంది, చిన్న వయసులోనే రాజాజీ కేబినెట్‌లో మున్సిపల్ శాఖ మంత్రిగా పనిచేశారు. 1953లో ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన అనంతరం కర్నూలు రాజధానిగా ఉండాలని సంజీవయ్య ప్రతిపాదించారు. అక్టోబర్ 1న ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు మంత్రివర్గంలో ఆరోగ్యం, పునరావాసం, హరిజనోద్ధరణ, ప్రణాళికలు, మాజీ సైనికుల సంక్షేమ శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. 1954 మే 7న సికిందరాబాద్‌లోని బుచ్చయ్య కూతురు కృష్ణవేణమ్మను కులాంతర వివాహం చేసుకున్నారు. 1955లో ఆంధ్ర రాష్ట్ర మధ్యంతర ఎన్నికల్లో ఎమ్మిగనూరు - కోడుమూరు ఉమ్మడి అసెంబ్లీ నియోజకవర్గం స్థానం నుంచి గెలిచి రవాణా, వాణిజ్య పన్నుల శాఖ మంత్రిగా బెజవాడ గోపాల్‌రెడ్డి మంత్రివర్గంలో పని చేశారు. 1956 నవంబర్ 1 తేదిన ఆంధ్ర రాష్ట్రం - హైదరాబాద్ రాష్ట్ర స్వపరిపాలన, కార్మిక శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి మంత్రివర్గ సహచరుడుగా పనిచేశారు. రాష్ట్ర రాజకీయ కుమ్ములాటలో నేపథ్యంలో 1960 జనవరి 11న సంజీవయ్య ఆంధ్రప్రదేశ్ తొలి దళిత ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. 1962 మార్చి 29 వరకు ఆయన పాలన కొనసాగింది. ముఖ్యమంత్రిగా సంజీవయ్య అనేక విప్లవాత్మక విధాన నిర్ణయాలు తీసుకున్నారు. మూడు లక్షల ఎకరాల బంజరు భూములను నిరుపేదలకు పంపిణీ చేశారు. ఉత్తరాంధ్ర ప్రజలకు శ్రీకాకుళం జిల్లాలో వంశధార ప్రాజెక్టుకు, రాయలసీమ కర్నూలు జిల్లాలో గాజుల దిన్నె ప్రాజెక్టుకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్టు ద్వారా కోడుమూరు, డోన్, పత్తికొండ నియోజకవర్గాల ప్రజలకు తాగునీరు, సాగునీరు అందిస్తున్నది. ఈ ప్రాజెక్టుపేరు నేడు సంజీవయ్య సాగర్‌గా ప్రసిద్ధికెక్కింది. పులిచింతల ప్రాజెక్టుకు మొదట శంకుస్థాపన చేసింది ముఖ్యమంత్రి సంజీవయ్యే. ప్రాజెక్టుల స్థాపనే కాకుండా అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు సహకార సేవా సంఘాలను స్థాపించారు. వృద్ధాప్య పింఛన్లు తొలిసారిగా ప్రవేశపెట్టారు. దామోదరం సంజీవయ్య ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కావడంతో దళితుల జీవితాలతోపాటు రాష్ట్ర దశ, దిశ మారిందని గట్టిగా చెప్పవచ్చు. 1962 జూన్ 6,7 తేదీలలో అఖిల భారత కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులుగా ఎన్నికై 19 నెలలు బాధ్యతలు నిర్వహించారు. 1964లో నెహ్రూ మంత్రివర్గంలో స్థానం పొంది కేంద్ర కార్మిక మంత్రి శాఖను సమర్థంగా నిర్వహించారు. 1967 జనవరి 27న రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆరోగ్యం క్షీణించింది. లోక్‌సభ ఎన్నికల్లో కర్నూలు పార్లమెంట్ స్థానంలో నుంచి పోటీ చేసి ఓడిపోయారు. 1969 కాంగ్రెస్ పార్టీ చీలిక సమయంలో ఇందిరా గాంధీకి అండగా నిలిచారు. 1970లో కేంద్ర కార్మిక శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షునిగా ఆయన రెండవసారి పదవి బాధ్యతలు చేపట్టారు. కాంగ్రెస్ పార్టీలో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ, మహిళల ప్రాతినిధ్యం పెంచేందుకు ఆయన ఎంతగానో కృషి చేశారు. సంజీవయ్య కుటుంబం గురించి కాక, ప్రజల కోసం, సమాజ అభ్యున్నతికోసం అహర్నిశలు పనిచేశారు. ఎన్ని ఉన్నత పదవులను అలంకరించినా సాదాసీదాగా కలివిడిగా కలిసిపోయే వ్యక్తిత్వం సంజీవయ్యది. ఒక్కసారి పరిచయమైతే ఇంటిపేరుతో సహా గుర్తుకు పెట్టుకోగల జ్ఞాపకశక్తి ఆయనది. ఆయన పదవుల కోసం ఎన్నడూ ఆరాట పడలేదు, పాకులాడలేదు. 1972 మే 7న అనారోగ్యంతో ఢిల్లీలోని జంతర్‌మంతర్ అధికార నివాసంలో ఆయన తుది శ్వాస విడిచారు. నేడు దళిత వర్గాల ప్రజా ప్రతినిధులు, నాయకులు సంజీవయ్యను విస్మరించడం విచారకరం. నీతికి నిజాయితీకి విలువలకు కట్టుబడి బతికిన అతికొద్ది మంది రాజకీయవేత్తలలో సంజీవయ్య ఒకరు. నిస్వార్థం, నిజాయితీతో బతికిన రాజకీయవేత్త దామోదరం సంజీవయ్య స్ఫూర్తిని ప్రస్తుత తరాలు పుణికిపుచ్చుకోవాలి.

## అంబటి రాంబాబు.. రెండేళ్ల తర్వాత మీరు ఎక్కడ ఉంటారో మీకే తెలియదు

**జనసేన నాయకులు మాదాసు నరసింహ**

కడప (జనస్వరం) : చిట్వేలు జనసేన నాయకుడు మాదాసు నరసింహ వైసీపీ నాయకులు అంబటి రాంబాబుని ఉద్దేశించి మాట్లాడుతూ 2014 నుండి 2019 వరకూ ముద్రగడ పద్మనాభంతో కలిసి కాపు జాతిని జగన్ రెడ్డి దగ్గర తాకట్టు పెట్టింది మీరు! ఎక్కడ అప్పటి ఉద్యమం? ఎక్కడికి పోయింది ఆ పోరాటం? అధికారం రాగానే కాపు ఉద్యమాన్ని అటకెక్కించేది కాకుండా, కాపులకి ఇస్తానన్న ఏటా 2 వేల కోట్ల రూపాయిలు ఇవ్వకుండా, కాపు కార్పోరేషన్‌ని ఉత్సవ విగ్రహంగా మారుస్తుంటే మీరేం చేస్తున్నారన్నారు. మీ మంత్రి పదవుల కోసం సాటి కాపు వర్గీయుడైన పవన్ కళ్యాణ్‌పై విమర్శలు చేయడాన్ని కాపు సమాజం మొత్తం గమనిస్తూనే ఉంది.



2014లో పవన్ కళ్యాణ్ బహిరంగం గానే తెలుగుదేశానికి మద్దతు ఇచ్చిన విషయం మీకు తెలియదేమో, ప్రజలకి తెలుసు.. అప్పటి తెలుగుదేశం అవినీతి, అక్రమాలపై విభేదించి బయటికి వచ్చిన విషయం మీకు తెలియదా? కాపుల్ని తాగుబోతులు, తిరుగుబోతులు అన్న మీకు కాపు సమాజం గురించి మాట్లాడే నైతిక హక్కు ఉన్నదో లేదో ఒక సారి మీరు ఆత్మ విమర్శ చేసుకోండి. మీరు మంత్రి పదవి కోసం ప్రయత్నాలు చేసుకోండి తప్పులేదు, దాని కోసం జగన్ రెడ్డి ఎలా చెప్తే అలా పవన్ కళ్యాణ్‌ని దూషిస్తే సహించే ప్రసక్తే లేదు. రెండేళ్ళ తర్వాత మీరు ఎక్కడుంటారో మీకే తెలియదని ఎద్దేవా చేశారు.

# టీడీపీ కార్యాలయాలపై దాడి శ్రేయస్కారం కాదు

**జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్**



హైదరాబాద్, (జనస్వరం) : ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఇంతకు ముందెన్నడూ లేని విధంగా పార్టీ కార్యాలయాలపై దాడులు జరిగాయి. ఇలాంటి సంస్కృతి ప్రజాస్వామ్యానికి ఏ మాత్రం శ్రేయస్కరం కాదని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కల్యాణ్ అన్నారు. జనసేన పార్టీ ఐటీ వింగ్ మీటింగ్‌లో ఉండగా మంగళగిరి, గుంటూరుల్లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయాల మీద దాడి జరిగిన విషయం తర దృష్టికి వచ్చిందన్నారు. విశాఖపట్నం, ప్రొద్దుటూరుల్లో వారి నాయకుల మీద కూడా దాడులు జరిగాయన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికీ నియంత్రణ అవసరమన్నారు. ఈ విధంగా వ్యక్తిగత దాడులు గానీ, పార్టీ కార్యాలయాల మీద, నాయకుల ఇళ్ల మీద దాడులు జరిగితే అది అరాచకానికి, దౌర్జన్యానికి దారి తీస్తుందని తెలిపారు. ఇది ప్రజాస్వామ్యానికి క్షేమకరం కాదని. కేంద్ర ప్రభుత్వం, కేంద్ర హోంశాఖలు దీని మీద దృష్టి సారించాలన్నారు.

**అరాచకానికి కేరాఫ్ అడ్రస్‌గా తయారవుతుంది**

ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ సత్వరం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా దోషుల్ని పట్టుకుని శిక్షించకపోతే ఆంధ్రప్రదేశ్ అరాచకానికి కేరాఫ్ అడ్రస్‌లా తయారవుతుందన్నారు. భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా చూడాలన్నారు. దాడికి పాల్పడిన వారు వైసీపీ వర్గీయులని చెబుతున్నారని తెలియజేశారు. అదే నిజం అయితే వైసీపీ నాయకులకు ఇలాంటి చర్యలు ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు. దయచేసి దీన్ని సరి చేసుకోవాలని కోరారు. అంతా క్షేమంగా, ధైర్యంగా ఉండాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం సత్వరం దీని మీద దృష్టి సారించాలన్నారు. విమర్శలు, ప్రతివిమర్శలు చేసేటప్పుడు నియంత్రణ పాటించాలన్నారు. విమర్శ హర్షించే విధంగా ఉండాలి తప్ప.. ఉద్రిక్తతలకు దారి తీసే విధంగా ఉండకూడదని తెలిపారు.

## ఆత్మకూరులో జనసేన ఆత్మీయ సమావేశం



ఆత్మకూరు, (జనస్వరం) : ఆత్మకూరు నియోజకవర్గంలోని ప్రధాన సమస్యల పరిష్కార సాధనకై భవిష్యత్తు ప్రణాళికను రూపొందించేందుకు ఆత్మకూరు నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ జనసైనికులతో కలసి నియోజకవర్గ ఇంఛార్జ్ నలిశెట్టి శ్రీధర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత సంవత్సరం ఇదే రోజు ఆత్మకూరు నియోజకవర్గ సమస్యలపై, జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఆమరణ నిరాహార దీక్ష చేశారు. సంవత్సరం పూర్తయినప్పటికీ ఆత్మకూరు నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కార దిశగా, ప్రభుత్వం నుండి ఎటువంటి చర్యలు చేపట్టడం జరగలేదన్నారు. నియోజకవర్గ రైతాంగ ప్రధాన సమస్యలైన సమగ్ర సోమశిల పథకం ద్వారా నియోజకవర్గంలోని అన్ని చెరువులకు సాగునీరు అందించడం, చుక్కల భూముల సమస్యను సుమోటోగా పరిష్కరించడం, సంగం బ్యారేజీని త్వరితగతిన పూర్తి చేయడం, ఆనం సంజీవరెడ్డి ఎత్తిపోతల పథకాన్ని సకాలంలో పూర్తి చేయడం ద్వారా నియోజకవర్గంలోని మెట్ట ప్రాంతాలకు సాగునీరు తాగునీరు అందించడం, నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో దోహదపడే నడికుడి – శ్రీకాళహస్తి రైల్వే మార్గానికి సంబంధించి భూ సేకరణ పూర్తి చేయడం, నియోజకవర్గంలోని యువతకు ఉపాధి అవకాశాలు మెరుగు పరిచే విధంగా పారిశ్రామిక అభివృద్ధికి బాటలు వేయడం మొదలగు సమస్యలపై ఆత్మకూరు జనసేన పార్టీ తరఫున పోరాడేందుకు తగిన కార్యాచరణ ప్రణాళిక రూపొందించారు. ఈ విషయమై నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన జనసేన నాయకులు, జనసైనికులతో సమావేశమై కార్యాచరణ ప్రణాళికను రూపొందించారు.

## ఘనంగా ఈద్ మీలాద్ ఉన్ నాబీ

విజయవాడ, (జనస్వరం) : జాషనే ఈద్ మీలాద్ ఉన్ నాబీ సందర్భంగా వన్ టౌన్ పంజా సెంటర్ నుంచి కాళేశ్వరరావు మార్కెట్ జుమ్మ మస్జిద్ వరకు దావతే ఇస్లామి ఆర్గనైజర్ సలీమ్ అధ్వర్యంలో నిర్వహించిన జులూస్ లో జనసేన పార్టీ విజయవాడ నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్ పాల్గొని అందరికీ ఈద్ శుభాకాంక్షలు తెలుపుతూ ముస్లిం సోదరులతో కలిసి జులూస్‌లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు షేక్. అమీర్ భాష, షేక్.గాయసుద్దీన్, ఏజస్. షేక్, సయ్యద్ అబ్దుల్ నజీబ్, మోహమ్మద్ సయ్యద్ మోహిసుద్దీన్, సిద్దికి, ఖాజా, కరిముల్ల, షరీఫ్, బాషా, సాధిక్, వెన్నా శివ శంకర్, నల్లబిల్లి.కనకరావు తదితరులు పాల్గొన్నారు.





## జనసేన పార్టీలోకి చేరికలు



ధర్మవరం, (జనస్వరం) : జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలు నచ్చి జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ధర్మవరం నియోజకవర్గ ఇంఛార్జ్ చిలకం మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని గొట్లూరు గ్రామానికి చెందిన 10 కుటుంబాల ప్రజలు జనసేన పార్టీలోకి చేరారు. వారందరికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మధుసూదన్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలు నచ్చి జనసేన పార్టీలోకి చేరడం మంచి శుభపరిణామమన్నారు. వైసీపీ ప్రభుత్వంపై రాష్ట్ర ప్రజలు తీవ్ర అసంతృప్తిగా ఉన్నారన్నారు. రాబోయే రోజుల్లో జనసేన పార్టీ ఆశయాలు, సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పవన్ కళ్యాణ్‌ని ముఖ్యమంత్రిని చేసుకోవడమే లక్ష్యంగా పని చేయాలని ప్రజలకు పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు



శింగనమల, (జనస్వరం) : వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా బుక్కరాయసముద్రంలోని వాల్మీకి మహర్షి విగ్రహానికి శింగనమల నియోజకవర్గం నాయకులు సాకే మురళీకృష్ణ పూలమాలలతో సత్కరించి టెంకాయ కర్పూరంతో పూజించారు. ఈ వాల్మీకి మహర్షి పుట్టినరోజును ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించి, కుటుంబ విలువలకు చిహ్నంగా రామాయణం అనే మహా కావ్యాన్ని తెలిపి పండుగలా ఈ పర్వదినాన్ని జరుపుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. వ్యవస్థ సక్రమంగా పని చేయాలన్న అహంకారం, దౌర్జన్యం, దుర్మార్గం నశించాలన్న మనకు ఈ వాల్మీకి మహర్షి పండుగ చాలా అవసరమని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి చొప్ప చంద్రశేఖర్, మన్నల పెద్దిరాజు, వాల్మీకి మునీంద్ర, వాల్మీకి రామకృష్ణ, తలారి ధనుంజయ, వాల్మీకి రాజు, తాహిర్, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీలోకి భారీగా చేరికలు



ఆత్మకూరు, (జనస్వరం) : జనసేన పార్టీ సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ ఆశయాలు నచ్చి ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డు అరుంధతీయ పాలెంకు చెందిన పలువురు యువకులు ఆత్మకూరు జనసేన పార్టీ కార్యాలయంలో, నియోజకవర్గ ఇంఛార్జ్ నలిశెట్టి శ్రీధర్ ఆధ్వర్యంలో జనసేన పార్టీలోకి చేరారు. అనంతరం వీరందరికీ జనసేన పార్టీ కండువాను కప్పి, అందరినీ జనసేన పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ ప్రజల సమస్యల పట్ల గళమెత్తడంలోను, ప్రజల తరపున పోరాటం చేయడంలోనూ జనసేన పార్టీ ఎల్లవేళలా ముందు ఉంటుందని తెలిపారు. మున్ముందు ఆత్మకూరు నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికి జనసేన పార్టీ తన పోరాటాన్ని కొనసాగిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వేముల సురేంద్ర, ఆత్మకూరు శ్రీకాంత్, గడ్డం వంశీ, కొండా గణేష్, పశుపర్తి కృష్ణ, కసుమూరు అనిల్, శ్యాగలమూరి నరసింహులు, శ్యాగలమూరి చంద్ర, శ్యాగలమూరి సుదర్శన్, వడుగు చంద్ర తదితరులు జనసేన పార్టీలో చేరారు.

# భక్తుల మనోభావాలను కించపరిచేలా చేయొద్దు

**జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలవలస యశస్వి**

విజయనగరం, (జనస్వరం) : ఉత్తరాంధ్ర ఇలవేల్పు పైడితల్లి అమ్మవారి తోలేళ్ల ఉత్సవం రోజైన సోమవారం కోవిడ్ ఆంక్షలతో ప్రభుత్వ అధికారులు ఉచిత దర్శనాలు లేవని ప్రచారం ముమ్మరం చేసి, అర్ధాంతరంగా ప్రచారం లేకుండా సోమవారం అమ్మవారి ఉచిత దర్శనానికి అనుమతి ఇచ్చినా భక్తులకు సరైన సమాచారం లేకపోవడంతో సామాన్య భక్తులు దర్శనానికి దూరమయ్యారని, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జనసేన విజయనగరం ఇంఛార్జ్ పాలవలస యశస్వి దుయ్యబట్టారు. సోమవారం ఉదయం జనసేన పార్టీ కార్యాలయంలో ఆమె విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటు ప్రభుత్వ అధికారులు, అటు వైసీపీ నాయకుల హడావుడితో ప్రజల మనోభావాలు దెబ్బతీసే విధంగా జాతర ఏర్పాట్లు ఉన్నాయని, ఆన్లైన్ టిక్కట్లు కొన్నిసార్లు మంచిదైనప్పటికి సామాన్య ప్రజలకు ఎలా తీసుకోవాలో తెలియక దర్శనానికి నోచుకోలేదని వాపోయారు. ప్రజల మనోభావాలు కలిగేలా చేయద్దని, కనీసం మంగళవారం సిరిమనోత్సవాన్నైనా సంప్రదాయబద్ధంగా, రాజకీయాలు చేయకుండా నిర్వహించాలని ఆమె కోరారు.



అనంతరం పాలవలస యశస్వి ఉత్తరాంధ్ర ఇలవేల్పు పైడితల్లి అమ్మవారి పండుగ సందర్భంగా విజయనగరం పట్టణంలో జనంకోసం జనసేన అనే కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టామని, ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటిఇంటికి వెళ్లి మౌలిక సదుపాయాల, ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఈ కార్యక్రమాన్ని రూపొందించామని తెలిపారు. ఈ కార్యక్రమంపైన ఆమె కరపత్రాలను విడుదల చేశారు. ఈ మీడియా సమావేశంలో జనసేన పార్టీ రాష్ట్ర చేనేత వికాస రాష్ట్ర కార్యదర్శి కాటం అశ్విని, పార్టీ సీనియర్ నాయకులు, జిల్లా చిరంజీవి యువత అధ్యక్షుడు త్యాడ రామకృష్ణారావు(బాలు), ఎర్నాగుల చక్రవర్తి, దాసరి యోగేష్, కిలారి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మంగళగిరి నియోజకవర్గంలో "పల్లె పల్లెకు జనసేన" కార్యక్రమం



**మంగళగిరి (జనస్వరం) :** నియోజకవర్గ ఇంచార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు నాయకత్వంలో జనసేన పార్టీ బలోపేతం లక్ష్యంగా మంగళగిరి నియోజకవర్గంలో "పల్లెపల్లెకు జనసేన" కార్యక్రమం బిర్వహిస్తున్నారు. మంగళగిరి మండలం చినకాకాని గ్రామంలో జనసేన పార్టీ ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ బలోపేతానికి సంబంధించి నాయకులు కార్యకర్తలు నుంచి అభిప్రాయ సేకరణ, గ్రామ, మండల కమిటీల నిర్మాణం పై చర్చించారు. పవన్ కళ్యాణ్ ఆశయాలను, జనసేన పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి ఎలా తీసుకెళ్లలో చర్చించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి బేతపూడి విజయశేఖర్, మంగళగిరి మండల అధ్యక్షులు వాస శ్రీనివాసరావు, నియోజకవర్గ నాయకులు శెట్టి రామకృష్ణ, లింగనేని శ్రీనివాసరావు, వాస శివనారాయణ, వాసా ఫణీంద్ర, గోపి జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## గ్రావెల్ అక్రమ తవ్వకాలపై చర్యలు తీసుకోవాలి

### జనసేన జిల్లా అధ్యక్షులు కందుల దుర్గేష్



**కడియం, (జనస్వరం) :** ఇంటి స్థలాల కోసం కేటాయించిన భూమిని చదును పేరుతో దాదాపు 20 అడుగుల లోతు చెరువుగా మార్చేశారని జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు కందుల దుర్గేష్ ధ్వజమెత్తారు. జనసేన పార్టీ వైస్ ఎంపీపీ పంతం గణపతితో కలిసి వేమగిరిలోని 204/1 సర్వే నంబరులో మట్టి తవ్వకాలు జరిపిన ప్రదేశాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రూ.కోట్ల విలువచేసే గ్రావెల్ తరలింపుతో ప్రభుత్వ ఖజానాకు వైకాపా నాయకులు గండి కొట్టారని ఆరోపించారు. ఈ ప్రాంతంలో లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలంటే 15 నుంచి 20 అడుగుల మేర పునాది నిర్మించాల్సి వస్తుందన్నారు. సంబంధిత అధికారులు స్పందించి కారకులైన వారి నుంచి నష్టాన్ని రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. పుల్లా రామారావు, బోడపాటి రాజేశ్వరి, అమీనాబేగం, జంగా వినోద్, అల్లంపల్లి ప్రసాద్, శేఖర్‌లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## జగ్గయ్యపేట పురపాలక సంఘం ఎన్నికలు

### జనసేన వార్డు మెంబర్స్ అభ్యంతరాలతో వినతిపత్రం అందజేత



**జగ్గయ్యపేట, (జనస్వరం) :** జగ్గయ్యపేట పురపాలక సంఘం నకు ఎన్నికల సమాయత్తమునకు సంబంధించి పట్టణ పరిధిలో గల 31 వార్డుల 62 పోలింగ్ స్టేషన్ ల వివరాలు జిల్లా కలెక్టర్ మరియు ఎన్నికల అధికారి ఆమోదించారు. సదరు విషయమై సలహాలు సూచనలు స్వీకరించు నిమిత్తం పట్టణ మున్సిపల్ కమిషనర్ ఆద్వర్యంలో అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నేతల సమావేశంలో భాగంగా జనసేన పార్టీ తరుపున పాల్గొని వార్డుల వారిగా గల కొన్ని అభ్యంతరాలను కమిషనర్‌కి వినతిపత్రం ద్వారా అందజేశారు.

# శ్రీ సత్యసాయి డ్రికింగ్ ప్రాజెక్టులో వర్కర్స్ జీతాలు ఇవ్వాలి

### సమ్మెకు జనసేన మద్దతు, డిమాండ్లు తీర్చాలని ప్రభుత్వానికి వినతి



**పోలవరం (జనస్వరం) :** శ్రీ సత్యసాయి డ్రికింగ్ ప్రాజెక్టులో 2005 సం.రంలో ప్రారంభమైనప్పటి నుండి ఇప్పటి వరకు ఏజెన్సీ మెట్ట ప్రాంతం ప్రజలకు గోదావరి జలాలు తాగునీరుగా అందించేందుకు ఈ పథకం నిర్మించారు.. ఈ పథకం నిర్వాహణ భాధ్యత ప్రభుత్వమునకు అప్పగించారు. ప్రభుత్వం 2007 లో ఎల్ అండ్ టి లిమిటెడ్ కంపెనీ వారికి మెయింటెన్స్ బాధ్యత అప్పగించారు. ఎల్ అండ్ టి వారికి మెయింట్‌నెన్స్ చార్జీలు నిమిత్తం ప్రతి నెల మమారు 60 లక్షల రూపాయలు ఇస్తున్నారు. ఈ పథకం ద్వారా 17 మండలాల్లో సుమారు 200 గ్రామాలకు, సుమారు 5 లక్షల జనాభాకు రోజూ సుమారు 2 కోట్ల లీటర్ల మంచినీరు సరఫరా అవుతున్నది. ఈ పథకం నందు వివిధ గ్రేడులలో సుమారు 165 మంది కార్మికులు పని చేస్తున్నారు. ఇందులో పనిచేసే కార్మికులకు చాలీ చాలని జీతములతో కోవిడ్ 19 కాలంలో కూడా తమ ప్రాణాలకు కూడా లెక్క చేయకుండా ప్రజలకు త్రాగునీరు అందించారు. కానీ మాకు గత 8 నెలలుగా జీతాలు లేవని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ పథకం నిర్వహణ చూస్తున్న ఎల్ అండ్ టి కంపెనీ వారు తమకు రావలసిన మెయింటెన్స్ బిల్లులు రాకపోవడం వలన వారు 16 జూన్ 2021 తేదీ నుండి సదరు కంపెనీ వారు వారి నిర్వహణ బాధ్యతను వదిలి వెళ్ళిపోయారు. కానీ కార్మికులకు జీతాలు ఇచ్చేవారు లేరు. మా సమస్యను పట్టించుకునే వారు లేరు. దిక్కు తోచని పరిస్థితుల్లో మా కార్మికులందరూ 02.08.2021 తేదీ నుండి సమ్మె చేస్తున్నారు. కార్మికులందరినీ స్కిల్డ్ వర్కర్స్ గా గుర్తించి జీ.ఓ. ఎం.ఎస్.నెం.11 ప్రకారం స్కిల్డ్ జీతాలు చెల్లించాలి అని కోరుతున్నారు. అలాగే యూ పథకములో పని చేస్తూ వివిధ కారణాల రీత్యా చనిపోయిన కార్మికుల కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించలేదు. జీతాలు లేక మా కుటుంబాలు పోషించుకొనుట చాలా కష్టతరంగా ఉంటుందన్నారు. ఇదే వృత్తి తప్ప వేరే జీవనాధారము ఏమి లేవు. సమ్మె మొదలు పెట్టి 75 రోజులు అయినప్పటికీ ఒక్కరు కూడా మమ్ములను పట్టించుకోవడం లేదని జనసేన తరుపున గెలిచిన వార్డు మెంబర్ పోతుల దుర్గ ప్రసాద్ అన్నారు. ఆయన మాట్లాడుతూ ఈ సమ్మె దృష్ట్యా ప్రభుత్వానికి వినతిపత్రం అందించారు. సమస్యలు వెంటనే పరిష్కరించి మాకు రావాల్సిన 10 నెలల జీతాలు ఇప్పించి మా కుటుంబాలు ఆదుకోవలసినదిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కొనగల సురేష్, పెద్దేవం జవ్వాది మణి, గజ్జరం అవుడు సీతారామ్ తదితరులు పాల్గొన్నారు.

### వైద్య సిబ్బందిని అభినందించిన

## రైల్వే కోడూరు జనసేన నాయకులు



**రైల్వే కోడూరు (జనస్వరం) :** రెండు సంవత్సరాలుగా ప్రపంచదేశాలను వణికించి, ఎంతోమంది ప్రాణాలను బలిగొన్న కోవిడ్ 19 నుండి రక్షణ దిశగా భారతదేశం వందకోట్ల కరోనా వ్యాక్సిన్ పూర్తిచేసుకున్న సంద ర్భంగా, అందకు సహకరించిన డాక్టర్స్, నర్స్ లు సంబంధిత సిబ్బంది ఫ్రంట్లైన్ వారియర్ గా నిలిచినందుకు వారికి అభినందనలు తెలుపుతూ రైల్వే కోడూర్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు మెడికల్ ఆఫీసర్ చైతన్య, డాక్టర్ మార్టిన్ లూథర్, డాక్టర్ బ్రహ్మ కుమారిని గౌరవ ప్రదం గా సాలువ, పూలమాలతో ఉత్తరాది శివకుమార్, మర్రి రెడ్డి ప్రసాద్, మహేష్. నగిరిపాటి, అంకి శెట్టి మనీ, గిరిధర్ చేతుల మీదుగా చిరు సత్కారించారు. అనతి కాలంలో ఉచితంగా వందకోట్ల వ్యాక్సిన్ లను వేయించడంలో చొరవ చూపిన భారత ప్రధాని నరేంద్ర మోదీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి లో పనిచేసే డాక్టర్లు, నర్సులు, ఆశా వర్కర్లు, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## జనసేన పోరాటం ఆగదు

### జనసేన నియోజకవర్గ ఇంఛార్జ్ గేదెల చైతన్య



**పాతపట్నం, (జనస్వరం) :** పాతపట్నం నియోజకవర్గం లోని అధికార పార్టీ నాయకుల అండదండలతో కబ్జాకు గురైన గవర్నమెంట్ హై స్కూల్ ఆటస్థలాన్ని కబ్జాదారుల చెర నుంచి విడిపించాలని జనసేన నియోజకవర్గ ఇంఛార్జ్ గేదెల చైతన్య డిమాండ్ చేశారు. ఆల్ ఆంధ్ర రోడ్డు జంక్షన్లో జనసేన నాయకులు మానవహారంగా ఏర్పడి నిరసన తెలిపారు. అనంతరం పాతపట్నం తహసీల్దారుకు గేదెల చైతన్య వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాతపట్నంలో కబ్జాకు గురైన భూములు విడిపించే వరకూ జనసేన పార్టీ పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాతపట్నం మండల నాయకులు నక్క క్రాంతికుమార్, సిరిపురం సందీప్, తలగాపు నవీన్, శిష్టు వినోద్ కుమార్, భాస్కర్, సురేష్ మాధవరావు, దుక్క బాలరాజు, సవలాపురం చంటి, సవర రామమూర్తి, పిట్ట హరికృష్ణ, నియోజకవర్గ జనసైనికులు మరియు తదితురులు పాల్గొన్నారు.

## గోధలాంలో టెక్కలి ఇంచార్జ్ కణితి కిరణ్ పర్యటన



**టెక్కలి (జనస్వరం) :** సంతబొమ్మలి మండలం బోరుభద్ర పంచాయతీ గోదలాంలో టెక్కలి జనసేన ఇంచార్జ్ కణితి కిరణ్ పర్యటించారు. ఈ సందర్భంగా గోదలాం మహిళలు తాము ఎదుర్కొంటున్నా తాగునీరు, పారిశుద్ధ్య సమస్యలను కణితి కిరణ్ దృష్టికి తీసుకువచ్చారు. తక్షణమే స్పందించిన కిరణ్ సమస్యల పరిష్కారానికి ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయ కులు ముడిదాన పూర్ణ చంద్ర, కొత్తూరు హరి, చిరంజీవి, బోరుభద్ర, గోదలాం జనసేన నాయకులు పాల్గొన్నారు.

## మహా పాదయాత్రకు పవన్ కళ్యాణ్ మద్దతు కావాలి

### అమరావతి రాజధాని రైతుల ప్రతినిధులు



**మంగళగిరి, (జనస్వరం) :** ఆంధ్ర ప్రదేశ్ రాజధానిగా అమరావతిని పరిరక్షించాలని కోరుతూ నవంబర్ 1వ తేదీ నుంచి చేపట్టీ మహా పాదయాత్రకు మద్దతు తెలియచేయాలని జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌ని అమరావతి పరిరక్షణ సమితి, రాజధాని ఐక్య కార్యాచరణ సమితి కోరాయి. ఈ మేరకు శుక్రవారం ఉదయం జనసేన పార్టీ కార్యాలయంలో పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్‌ని కలిశారు. తాము చేపడుతున్న మహాపాదయాత్ర వివరాలను తెలియచేశారు. 45 రోజులపాటు సాగే ఈ మహా పాదయాత్ర తుళ్ళూరు గ్రామం నుంచి తిరుమల వరకూ సాగుతుందని వివరించారు. డిసెంబర్ 17వ తేదీతో ముగుస్తుందని తెలిపారు. దాదాపు రెండేళ్లుగా దీక్షలు చేస్తున్నామని, అమరావతి పరిరక్షణలో భాగంగా మహా పాదయాత్ర తలపెట్టామన్నారు. ఈ సందర్భంగా రాజధాని కోసం రైతులు, ఆ ప్రాంత ప్రజలు చేస్తున్న పోరాటానికి పవన్ కళ్యాణ్ మద్దతుగా నిలిచినందుకు కృతజ్ఞతలు తెలిపారు. రాజధాని విషయంలో అమరావతి పరిరక్షణ సమితి, రాజధాని ఐక్య కార్యాచరణ సమితి చేపట్టిన మహా పాదయాత్ర విజయవంతం కావాలని నాదెండ్ల మనోహర్ ఆకాంక్షించారు. ఈ సమావేశంలో అమరావతి పరిరక్షణ సమితి కన్వీనర్ ఎ.శివారెడ్డి, ప్రధాన కార్యదర్శి తిరుపతిరావు, రాజధాని ఐకాస కార్యదర్శి బెజవాడ రమేష్, సభ్యులు కొండేపాటి సతీష్ (బుజ్జి), శ్రీధర్ పాల్గొన్నారు.

# పెన్షన్లు, రేషన్ కార్డు తక్షణమే మంజూరు చేయాలి

### జనసేన పార్టీ సీనియర్ నాయకులు అదాడ మోహనరావు




**విజయనగరం, (జనస్వరం) :** విజయనగరం జిల్లా వ్యాప్తంగా అర్ధాంతరంగా తొలగించిన పెన్షన్లు, రేషన్ కార్డు తక్షణమే మంజూరు చేయాలని జనసేన పార్టీ సీనియర్ నాయకులు అదాడ మోహనరావు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. దీనిపై కలెక్టరేట్ ముందు శాంతియుతంగా ధర్నా చేపట్టారు. అనంతరం కలెక్టరేట్ గ్రీవిన్స్ లో వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ సంక్షేమ పథకాలపేరుతో అప్పులుపాలు చేసి రాష్ట్రాన్ని గుల్లచేసేపనిలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఉన్నారని, కార్పొరేషన్ నిధులను మొదలుకొని, వృద్ధుల పింఛన్లు, ఆఖరికి వికలాంగులకు కేటాయించిన నిధులను కూడా సంక్షేమ పథకాలకోసం ఖర్చు పెట్టే తీరుచూస్తుంటే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కూలిపోడానికి ఎంతోదూరంలో లేదని ఆరోపించారు. జిల్లా వ్యాప్తంగా సుమారు పద్నాలుగు వేలు పైన రేషన్ కార్డులు, పెన్షన్లు వికలాంగులతో కలుపుకొని సుమారు పద్దెనిమిది వేలకు పైగా తొలగించారని, తక్షణమే తొలగించిన పెన్షన్లు, రేషన్ కార్డు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజలకు న్యాయం జరిగే వరకు జనసేన పార్టీ పోరాడుతోందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమములో జనసేన పార్టీ సీనియర్ నాయకులు దంతులూరి రామచంద్రరాజు, వంక నరసింగరావు, సాసుబిల్లి రామునాయుడు, అడబాల వెంకటేష్ నాయుడు, భాస్కర్, శ్రీను, రాజు, అప్పలనాయుడు, రాజేస్, సత్యనారాయణ, భారీగా జనసేన ఝాన్సీ వీరమహిళలు తదితరులు పాల్గొన్నారు.

# శిధిలావస్థలో అంగన్వాడీ, ప్రాధమిక పాఠశాలలు

### జనసేన పార్టీ నియోజకవర్గ ఇంఛార్జ్ డాక్టర్ యుగంధర్ పొన్నాల



**కార్వేటినగరం, (జనస్వరం) :** కార్వేటినగరం మండలం కార్వేటినగరం పంచాయితీ విజయమాంబాపురం అంగన్వాడీ, ప్రాథమిక పాఠశాల శిథిలావస్థలో ఉన్నదని జనసేన పార్టీ నియోజకవర్గ ఇంఛార్జ్ డాక్టర్ యుగంధర్ తెలిపారు. పాఠశాలను సందర్శించి, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1984వ సంవత్సరంలో కట్టిన ఈ భవనం ప్రస్తుతం శిథిలావస్థలో ఉంది. 37 సంవత్సరాలుగా ఇదే భవనంలోనే పిల్లలు విద్యనభ్యసిస్తున్నారు. ఇక ఏ మాత్రం కొనసాగించడానికి వీలులేని పరిస్థితిలో ఉండటం ఎప్పుడు పడిపోతుందో తెలియని పరిస్థితిలో పాఠశాల భవనం ఉందని, ఒకవేళ పాఠశాల వేళలో ఏదైనా ప్రమాదం జరిగితే భావిభారత భవిష్యత్ తరాలకు నష్టం జరిగే ప్రమాదం ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీని గురించి పది సంవత్సరాలుగా ఇక్కడి ప్రజలు ప్రాధేయ పడుతున్నా పట్టించుకునే నాథుడే లేదని గ్రామస్తులు వాపోతున్నారు. నాడు నేడు రేపు ఇదే దుస్థితిలో ఉందని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు, వెంటనే స్పందించి విద్యార్థులకు పాఠశాల భవనం నిర్మించ వలసిందిగా కోరుతున్నాను. ఒక వారం రోజుల్లో గ్రౌండ్ అయ్యే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలనే జనసేన పార్టీ గంగాధర నెల్లూరు నియోజకవర్గం తరపున విజ్ఞప్తి చేస్తున్నాను. మీరు అలా చేయని పక్షంలో కార్వేటినగరం మండలంలో భిక్షాటన చేసి, దీనితో పాటు జనసేన పార్టీ సహాయం అందించి పాఠశాల భవనం నిర్మిస్తామని హెచ్చరించారు. పిల్లల భవిష్యత్తు మాకు ముఖ్యమని, ఈ సందర్భంగా పిల్లలు దైవాంశ సంభూతులు అని కొనియాడారు. వారికి అన్యాయం జరిగితే సహించేది లేదని తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శోభన బాబు, గౌరవ అధ్యక్షులు భాను చందర్ రెడ్డి, మండల అధికార ప్రతినిధి వెంకటేష్, కార్యదర్శులు రాజేష్, నరేష్, అన్నామలై, నియోజకవర్గ సమన్వయకర్త రాఘవేంద్ర, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రాజమహేంద్రవరం నగరంలో శ్రమదానం కార్యక్రమం



**రాజమహేంద్రవరం, (జనస్వరం) :** జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు శ్రమదానం కార్యక్రమం చేపట్టిన రాజమహేంద్రవరం జనసేన పార్టీ. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు కందుల దుర్గేష్ చేతుల మీదగా ఈ యొక్క శ్రమదాన కార్యక్రమం స్థానిక తాడితోట జంక్షన్ వద్ద అధ్వానంగా ఉన్న రోడ్లను, గుంటలను కందుల దుర్గేష్, అనుశ్రీ సత్యనారాయణ, వై. శ్రీనివాస్ పూడ్చి శ్రమదానం చేశారు. అనంతరం కందుల దుర్గేష్ మాట్లాడుతూ ప్రస్తుత అధికార పార్టీ ప్రతిపక్ష పార్టీలు ఒకరిపై ఒకరు బురద చల్లుకుంటూ ప్రజల యొక్క ఇబ్బందుల విషయాలను పూర్తిగా మర్చిపోయి ప్రజల ఇబ్బందులు పెట్టడం సరికాదని, మా జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ చేపట్టిన శ్రమదానం కార్యక్రమానికి ప్రతి నియోజకవర్గంలో అనూహ్యమైన స్పందన, ప్రజలు సహకరించడం ఆనందదాయకమని తెలియజేశారు. ప్రభుత్వం ఇకనైనా మేల్కొని ఈ రోడ్డు మరమ్మతులను పూర్తిచేయాలని దుర్గేష్ తెలియజేశారు. అనంతరం సిటీ ఇంఛార్జ్ అనుశ్రీ సత్యనారాయణ మాట్లాడుతూ రోడ్ల అధ్వాన పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఇకనైనా స్పందించి ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని ప్రజలకు ఉపయోగపడే రీతిలో రోడ్డు మరమ్మత్తు పనులను సకాలంలో పూర్తి చేసి చక్కటి రోడ్డు మార్గాలను ఏర్పాటు చేయాలని జనసేన పార్టీ తరపున డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జనసేన పార్టీ ఎప్పుడూ ప్రజల కోసం ముందుండి ప్రజా సమస్యలపై పోరాటం చేస్తుందని తెలియజేశారు. అనంతరం వై శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ శ్రమదానం ఈ కార్యక్రమంలో పాలు పంపులు పంచుకున్న ప్రతి ఒక్క జనసేన నాయకులకు, జనసైనికులకు, వీర మహిళలకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు జామి సత్యనారాయణ, వైవీడీ ప్రసాద్, గెద్దం నాగరాజు సిటీ జనసేన నాయకులు వీర మహిళలు జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

### కందుల దుర్గేష్ సమక్షంలో

# జనసేన పార్టీలోకి వలసలు



**ఐ పోలవరం, (జనస్వరం) :** ఐ.పోలవరం మండలం జి వేమవరం గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు జనసేన పార్టీలో చేరారు. రాష్ట్ర జనసేన పీఏసీ సభ్యులు ముమ్మిడివరం నియోజకవర్గ ఇంఛార్జ్ పితాని బాలక్రిష్ణ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు కందుల దుర్గేష్ సమక్షంలో టీడీపీ నాయకులు జి. వేమవరంగ్రామ మాజీ సొసైటీ ప్రెసిడెంట్ కోళ్ల వీరభద్రరావు, ఐ.పోలవరం శెట్టిబలిజ సంఘ యువజన అధ్యక్షులు కొప్పిశెట్టి దుర్గ గణేష్ టీడీపీకి రాజీనామా చేసి నుండి జనసేన పార్టీలో చేరారు. వారికి కందుల దుర్గేష్ పార్టీ కండువా కప్పి జనసేన పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వీరభద్ర రావు, గణేష్‌లు మాట్లాడుతూ జనసేన పార్టీలో జాయిన్ అవ్వడం సంతోషంగా ఉందన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు నచ్చి పార్టీలో జాయిన్ అవ్వడం జరిగిందని పార్టీ విజయానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. జనసేన పార్టీ మీకు అండగావుంటుందని, జనసేన పార్టీలో చేరిన కోలా వీరభద్రరావు, కొప్పిశెట్టి దుర్గ గణేష్‌కు జనసేన నాయకులు శుభాకాంక్షలు తెలియపోరీరు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు సానబోయిన మల్లికార్డునరావు, గోదశి పుండరీష్, గుద్దటి జమ్మి, జక్కంశెట్టి పండు, మద్దింశెట్టి పురుషోత్తం, భీమల సూరినాయుడు తదితరులు పాల్గొన్నారు.

# పేరుకే తిరుపతి స్మార్ట్ సిటీ.. ఒక్క రాత్రి కురిసిన వర్షానికే అదోగతి..!

### జనసేన పార్టీ తిరుపతి నియోజకవర్గ ఇంఛార్జ్ కిరణ్ రాయల్



**తిరుపతి, (జనస్వరం) :** హుదూద్ తుఫాన్ వస్తేనో, సునామీ లాంటివి వస్తేనో ప్రజలు చనిపోవడం చూస్తూ ఉంటాం, కానీ తిరుపతిలో నిన్న రాత్రి కురిసిన స్వల్ప వర్షానికే "వెస్ట్ చర్చి వద్ద ఉన్న అండర్ బ్రిడ్జి లో నీళ్లు నిలబడి కొత్తగా పెళ్లి అయిన పెళ్లి కూతురు చనిపోవటం ఎంతో బాధాకరమైన విషయం. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తూ "జనసేన పార్టీ తరపున వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామన్నారు. ఈ ప్రభుత్వం మీద వస్తున్న వ్యతిరేకతను రాష్ట్ర ప్రజల దృష్టిని మళ్లించడానికే ఈ దీక్షలు చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రోడ్లు బాగు చేయాలని డ్రైనేజీ వ్యవస్థను సరి చేయాలనే దానిమీద గతంలో జనసేన పార్టీ ఉద్యమ రూపంలో ఈ ప్రభుత్వానికి తెలియ చేసినప్పటికీ, ఈ ప్రభుత్వం మాకు పట్టనట్లు వ్యవహరిస్తుందన్నారు. వీరికి దీక్షల మీద పెట్టిన దృష్టి ప్రజా సమస్యల మీద అద్వానంగా ఉన్న రోడ్లమీద లేదన్నారు. తిరుపతి పట్టణం నందు ఇప్పటికైనా ఈ డ్రైనేజీ వ్యవస్థను, అద్వానంగా ఉన్న రోడ్లను వెంటనే బాగుచేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని ఈ రాష్ట్ర ప్రభుత్వానికి, మున్సిపల్ అధికారులకు జనసేన పార్టీ తరపున డిమాండ్ చేశారు.

# వ్యక్తిగత విమర్శలు మాని అభివృద్ధిపై దృష్టి పెట్టండి

### జనసేన పార్టీ కృష్ణా జిల్లా అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ



**అవనిగడ్డ, (జనస్వరం) :** అవనిగడ్డలో గల కోర్టు సెంటర్లో శనివారం కృష్ణా జిల్లా జనసేన పార్టీ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో బండ్రెడ్డి రాము అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కార్యవర్గ సభ్యులు తమ నియోజక వర్గాలలో నెలకొన్న పరిస్థితులను సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం రాము విలేకర్లతో మాట్లాడుతూ, అధికార వైసీపీ, టీడీపీల నేతలు ఒకరిని మరొకరు విమర్శించుకుంటూ అభివృద్ధిని గాలికి వదిలేశారన్నారు. మాదక ద్రవ్యాలపై రెండు పార్టీలు కూడ పలుక్కుని విషయం బయటకు రాకుండా గొడవలు సృష్టిస్తున్నారని దుయ్యబట్టారు. కొద్ది రోజుల నుంచి రెండు పార్టీల విమర్శలు మీడియాలో చూస్తుంటే సభ్యసమాజం తల దించుకునేలా ఉన్నదన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో పాలన రాక్షస పాలనను తలపించేలా వున్నదని అధికార పార్టీపై విమర్శలు గుప్పించారు. అవనిగడ్డ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు తక్షణమే రోడ్ల నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. శాసన సభ్యులు ప్రజా జీవితంలోకి వచ్చి ప్రజల సమస్యలను పరిష్కరించాలన్నారు. ప్రజా సమస్యలు విస్మరిస్తే, ప్రజలే బుద్ధి చెబుతారని రాము అన్నారు. ఈ కార్యక్రమములో జిల్లా జనసేన నాయకులు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

### జగనన్నతోడు పథకం వెబ్సైట్ నుంచి

# ఎస్టీ, గౌడ తెగను తొలగింపు విధానం, ప్రభుత్వ కుట్రలో భాగమే?

### అరకు జనసేన నాయకులు సాయిబాబా



**అరకు, (జనస్వరం) :** రాష్ట్రములో ఎస్ టి, వాల్మీకి, భగత తెగలను ప్రభుత్వ వెబ్సైట్లో తొలగింపుపై ఆదివాసులు తీవ్రంగా ఆందోళన తో వుండగా, ఆదివాసీ గౌడ తెగను జగనన్న తోడు వెబ్సైట్ నుంచి తొలగించడం దారుణమని జనసేన పార్టీ మాజీ ఎంపిటిసి సాయిబాబా ప్రభుత్వం తీరుపై మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న తోడు పథకం కోసం ఆదివాసీ గౌడతెగల వారు ఆదివాసీ గౌడ మిత్రుడు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న, ఆదివాసీ ఎస్టీ జాబితాలో కనిపించటం లేదన్నారు. ఫలితంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అనర్హుల అవుతారని తెలిపారు. ఆదివాసీలపై ప్రభుత్వం కుట్ర భాగంగానే నాడు వాల్మీకి, భగత, నేడు గౌడ తెగను ప్రభుత్వ వెబ్సైట్ నుంచి తొలగించి, ఆదివాసీలను ఆగౌరవపరిచేలా ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు. ఈ తరుణంలో ఆదివాసీ తెగలు, మనం అందరు కలిసి ఐక్యంగా ఉండి, మనహక్కుల కోసం, చట్టాలకోసం పోరాడాలని జనసేన పార్టీ తరుపున సాయిబాబా పిలుపునిచ్చారు. ఇప్పటి కైన ప్రభుత్వ తీరు మార్చుకోవాలని, లేకపోతే రానున్న రోజుల్లో ఆదివాసులు గుణపాఠం చెబుతారని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# మన్యం గ్రామాల్లో జనసేన నాయకులు సాయిబాబా పర్యటన



**అరకువెలి, (జనస్వరం) :** విశాఖ జిల్లా ఏజెన్సీ ప్రాంతం అరకువేలి మండలం బొండం పంచాయతీ పరిధి లో గల పలు గ్రామాల్లో నేడు జనసైనికులు ఆయా గ్రామాల జనసేన పార్టీ అభిమానులు, కార్యకర్తలు ఆధ్వర్యంలో పలు గ్రామాల్లో పర్యటించారు. ఈ పర్యటనలో జ్వరాలతో బాధపడుతున్న గిరిజనులను పరామర్శించి ఈ గ్రామాల్లో అందరికీ వైద్య సదుపాయం పూర్తిస్థాయిలో అందుతుందా లేకా నిర్లక్ష్య ధోరణిలో ఆసుపత్రి సిబ్బంది వ్యవహరిస్తున్నారనే విషయంపై గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఆయా గ్రామాల్లో మౌలిక సదుపాయాలు పూర్తిస్థాయిలో ఉన్నాయా లేవా అని గిరిజనులు దగ్గర ఆరా తీశారు. మీకు ఎటువంటి సమస్యలు, ఇబ్బందులు వాటిల్లినా మీ పంచాయతీ పరిధిలో కూడా జనసైనికులు ఉన్నారని, వారికి తెలియజేస్తే తక్షణమే ఉన్నతాధికారులకు తెలియజేసి, పరిష్కారం అయ్యేలా చేస్తారని లేకుంటే మీతో మమేకమై సమస్య పరిష్కారం అయ్యే వరకు పోరాటం చేస్తారని జనసేన నాయకులు సాయిబాబా తెలిపారు. అలాగే రాబోయే రోజుల్లో గిరిజనులకు అన్ని సదుపాయాలు పూర్తిస్థాయిలో అందాలన్నా, మన్యం అభివృద్ధి చెందాలన్న, పరిపాలన బాగుండాలన్నా జనసేన పార్టీకి మీరు అందరూ కలిసి మద్దతు తెలిపి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు సాయిబాబా మరియు జనసైనికులు కార్యకర్తలు, అభిమానులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

### ధర్మవరం మార్కెట్పై

# ప్రభుత్వం వైఖరి మార్చుకోవాలి

### జిల్లా జాయింట్ కలెక్టర్కి వినతిపత్రం అందజేత



ధర్మవరం, (జనస్వరం) : ధర్మవరం పట్టణంలో వంద సంవత్సరాల నుంచి ఉన్న మార్కెట్ ను కూలదోసి ప్రభుత్వ అధికారులు ఏకపక్షంగా వ్యవహరిస్తూ, ఎమ్మెల్యేకి అనుకూలంగా పని చేస్తున్నారని జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి చెప్పారు. మార్కెట్లో వ్యాపారస్తులకు జనసేనపార్టీ అండగా ఉంటుందన్నారు. ధర్మవరం పట్టణం మార్కెట్ అభివృద్ధి విషయంలో ప్రభుత్వం అవలంభిస్తున్నటువంటి ప్రజా వ్యతిరేక నిర్ణయాలను చిలకం మధుసూదన్ రెడ్డి తీవ్రంగా ఖండిస్తూ నిరసనగా అనంతపురం జిల్లా జాయింట్ కలెక్టర్ నిశాంత్ కుమార్ ఐఏఎస్ని కలిసి వారికి వినతిపత్రం అందజేసి మార్కెట్ వినియోగదారులకు అనుకూలంగా చట్ట ప్రకారంగా నడుచుకుని వారికి న్యాయం చేయవలసిందిగా యథావిధిగా వారి వ్యాపారం కొనసాగించాలని టెండర్లు పిలిచిన తర్వాత కన్స్ట్రక్షన్ స్టార్ట్ చేసి అలాగే లబ్ధిదారుల మీద భారం తగ్గిస్తూ పేద, మధ్య తరగతి వ్యాపారస్తులకు అనుగుణంగా ఉండేటట్టు చేయాలని జాయింట్ కలెక్టర్తో చిలకం మధుసూదన్ రెడ్డి చర్చించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి పత్తి చంద్రశేఖర్, సీపీఐ నాయకులు జంగాలపల్లి పెద్దన్న, సీపీఎం నాయకులు పోలా లక్ష్మీనారాయణ, ఏపీఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు తుంపర్తి పరమేష్ తదితరులు పాల్గొన్నారు.


జనస్వరం

అక్షరమే ఆయుధం

www.janaswaram.com

## పాఠకులకు మనవి

జనస్వరం ఈ - వార్తపత్రిక (వార సంచిక) నందు మీ వాణిని వినిపించాలనుకుంటున్నారా? మీ నియోజకవర్గ ప్రాంతంలో జరిగిన సంఘటన లను మన వార్తా పత్రిక నందు పంచుకోవాలనుకుంటున్నారా..? మీ సమస్యలను మా పత్రికలో విన్నవించుకోవాలని అనుకుంటున్నారా..? మీ స్వరంతో ప్రజలకు మరింత చేరువ అవ్వాలంటే మాకు ఈ కింది వాటిని పంపించండి

వాట్సాప్ / టెలిగ్రామ్ - 9642067900

జీ మెయిల్ - janaswaramnews@gmail.com

జనస్వరం న్యూస్ వెబ్ సైట్ మరియు వార్తాపత్రిక మరింత నాణ్యమైన వార్తా ప్రపంచాన్ని మీ ముందుకు తీసుకురావడానికి మీ వంతు సహాయంగా ఆర్థికంగా, చేదోడుగా నిలవాలని కోరుకుంటున్నాము..

phone pe / google pay

UPI id : janaswaram@ybl